www.sphoortipatrika.com APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక

*Voice of Truth*

విలేకరులు కావలెను
స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు
కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి,
వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో
పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు
మండల రిపోర్టర్స్ కావలెను.
స్ఫూర్తి పత్రిక Voice of Truth
గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.
ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు. కొత్త వారికి అవకాశం కలదు.
ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.

ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక :14 | పేజీలు : 04 వెల రూ. 2/- | శుక్రవారం 13-03-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 14 | PAGES : 04 PRICE : 2 | FRIDAY, 13 MARCH 2026

Kurnool Edition | Covering Andhra Pradesh & Telangana |

## భారత్ వస్తున్న నౌకపై హోర్ముజ్ జలసంధి వద్ద దాడి..




### ముగ్గురు అదృశ్యం

థాయ్ జెండా కలిగిన కార్గో నౌకపై వెనుక నుంచి దాడి

గుజరాత్‌లోని కాండ్లా ఓడరేవుకు వస్తుండగా దాడి

## గ్యాస్ కొరత లేదు.. ఆందోళన వద్దు: కేంద్రం కీలక ప్రకటన

మధ్యప్రాచ్య సంక్షోభం నేపథ్యంలో భారత్‌కు రెండు ఎల్ఎన్‌జీ నౌకలు




హోర్ముజ్ జలసంధిపై ఆధారపడకుండా పెరిగిన ముడిచమురు దిగుమతులు

ఎల్పీజీ సిలిండర్ల కొరత లేదు, ఆందోళన వద్దని కేంద్రం భరోసా

గృహ, రవాణా అవసరాల గ్యాస్ సరఫరాకు అత్యవసర సేవల చట్టం అమలు

## అమెరికా మిత్ర దేశాల్లోని టెక్ స్థావరాలను లక్ష్యంగా చేసుకోనున్న ఇరాన్




అమెరికా టెక్ కంపెనీల మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయాలని ఐఆర్జీసీ నిర్ణయం

టెక్ సంస్థల సాంకేతికతను ఉపయోగిస్తున్నందున వీటిని లక్ష్యంగా చేసుకుంటున్న ఇరాన్

# పాలనలో మార్పు రావాలి..
# పరిశుభ్రతపై దృష్టి పెట్టండి

## కలెక్టర్లకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- స్వచ్ఛాంధ్రపై సీరియస్‌గా ఉండాలని, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని సూచన
- సచివాలయ సిబ్బంది బదిలీలపై కలెక్టర్లకు పూర్తి అధికారాలు
- కౌలు రైతులకు రుణాల మంజూరులో అడ్డంకులు తొలగించాలని ఆదేశం
- పాలనలో డీప్ టెక్ వినియోగం పెంచాలని దిశానిర్దేశం




అమరావతి: ఆరు జిల్లాల కలెక్టర్లతో సీఎం చంద్రబాబు నిర్వహిస్తున్న కాన్ఫరెన్స్ సమావేశం కొనసాగుతోంది. ఈ సందర్భంగా పలు శాఖల ఉన్నతాధికారులు తమ నివేదికలను ప్రజెంటేషన్ల రూపంలో సమర్పించారు. ఈ సమావేశంలో స్వచ్ఛాంధ్ర, పాలనలో మిగతా.. 2లో




## ప్రభుత్వం పని చేసేది బిలియనీర్ల కోసం కాదు

- చంద్రబాబునాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు
- అమరావతి చెట్లు, పూలతో రమణీయంగా ఉందన్న ముఖ్యమంత్రి
- పాలనలో సాంకేతికతను మరింత తీసుకువచ్చేలా కార్యాచరణ ఉండాలన్న ముఖ్యమంత్రి
- ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం పని చేస్తుందన్న చంద్రబాబునాయుడు

## గ్యాస్ కొరత లేదు.. ఆందోళన వద్దు

మధ్యప్రాచ్య సంక్షోభం నేపథ్యంలో భారత్‌కు రెండు ఎల్ఎన్‌జీ నౌకలు

హోర్ముజ్ జలసంధిపై ఆధారపడకుండా పెరిగిన ముడిచమురు దిగుమతులు

ఎల్పీజీ సిలిండర్ల కొరత లేదు, ఆందోళన వద్దని కేంద్రం భరోసా

గృహ, రవాణా అవసరాల గ్యాస్ సరఫరాకు అత్యవసర సేవల చట్టం అమలు

దేశీయంగా 25 శాతం పెరిగిన ఎల్పీజీ ఉత్పత్తి

ఢిల్లీ+: ఇరాన్ యుద్ధం కారణంగా మధ్యప్రాచ్యంలో నెలకొన్న తీవ్ర సంక్షోభం ఇంధన సరఫరా వ్యవస్థపై ప్రభావం చూపుతున్న వేళ, కేంద్ర ప్రభుత్వం పటిష్ఠమైన చర్యలకు ఉపక్రమించింది. దేశీయ అవసరాల కోసం రెండు భారీ ద్రవరూప సహజ వాయువు (ాచీ+) కార్గోలు భారత్‌కు బయలుదేరినట్లు ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. గ్యాస్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూసేందుకు, ప్రభుత్వం అత్యవసర సేవల చట్టాన్ని ప్రయోగించి కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయంపై పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ మీడియాతో మాట్లాడారు. "ప్రస్తుతం ముడిచమురు సరఫరాకు ఎలాంటి ఢోకా లేదు. గతంలో హోర్ముజ్ జలసంధి మార్గం నుంచి 55 శాతం దిగుమతులు జరిగేవి. ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా 75 శాతం దిగుమతులు చేసుకుంటున్నాం. ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు వేర్వేరు దేశాల నుంచి ముడిచమురును సమీకరిస్తున్నాయి" అని ఆమె వివరించారు. మధ్యప్రాచ్య సంక్షోభంతో ప్రజలు ఆందోళన చెంది ఎల్పీజీ సిలిండర్లను ముందుగానే బుక్ చేసుకుంటున్నారని, అయితే ఆ అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. సాధారణంగా 2.5 రోజుల్లోనే సిలిండర్ డెలివరీ అవుతోందని, ఎలాంటి కొరత లేదని భరోసా ఇచ్చారు. ఇరాన్ దాడుల కారణంగా ఖతార్ గ్యాస్ ఉత్పత్తిని నిలిపివేయడంతో సరఫరాపై ఆందోళనలు మొదలయ్యాయి. భారత్‌కు అతిపెద్ద ఎల్ఎన్‌జీ సరఫరాదారు ఖతార్ కావడం గమనార్హం. ఈ పరిణామాలతో సరఫరాదారులు 'ఫోర్స్ మేజర్' నిబంధనలను అమలు చేయడంతో సుమారు 47.4 ఎఎంఎఎస గ్యాస్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దేశ మొత్తం గ్యాస్ వినియోగం రోజుకు 189 ఎఎంఎఎస కాగా, ఇందులో 97.5 ఎఎంఎఎస దేశీయంగా ఉత్పత్తి అవుతోంది. అయితే, ప్రభుత్వం తీసుకున్న చర్యలతో దేశీయ ఎల్పీజీ ఉత్పత్తి 25 శాతం పెరిగిందని, రిఫైనరీలు 100 శాతానికి పైగా సామర్థ్యంతో పనిచేస్తున్నాయని సుజాత శర్మ తెలిపారు. మరోవైపు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి సైతం మంగళవారం మాట్లాడుతూ, వంట గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని ప్రజలకు హామీ ఇచ్చారు.

## తెలంగాణ నూతన గవర్నర్‌గా శివ్ ప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం

తెలుగులో ప్రమాణం చేసి అందరినీ ఆశ్చర్యపరిచిన శుక్లా

ప్రమాణం చేయించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్

కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఉన్నతాధికారులు

ఈ నెల 16 నుంచి ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌గా శివ్ ప్రతాప్ శుక్లా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ ఆయనతో ప్రమాణం చేయించారు. అయితే, ఉత్తరప్రదేశ్‌కు చెందిన శుక్లా అనూహ్యంగా మిగతా.. 2లో

## గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తతలు తెలంగాణ వాసుల పాలిట శాపంగా మారాయి




- యుద్ధ క్షేత్రంలో చిన్నపిల్లలు, సామాన్యులు ప్రాణాలు కోల్పోతున్నారని హరీశ్ ఆవేదన
- ఈ అశాంతి త్వరగా ముగిసిపోవాలని ఆకాంక్షించిన మాజీ మంత్రి
- యుద్ధం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయన్న హరీశ్




## దానం, కడియంలకు క్లీన్ చిట్ ఇవ్వడంపై కేటీఆర్ ఫైర్

- ఇది ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి అన్న కేటీఆర్
- కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికి క్లీన్ చిట్ ఇచ్చారని మండిపాటు
- ప్రజాస్వామ్య విలువలు ఎక్కడున్నాయని ప్రశ్న

# గ్రామీణాభివృద్ధి, చిన్నారుల సంక్షేమానికి ప్రాధాన్యం

- రాబోయే మూడు సంవత్సరాల్లో రాష్ట్రంలో శాశ్వత భవనాలు లేని గ్రామ పంచాయతీలు అన్నింటికీ శాశ్వత భవనాలు నిర్మించాలని ఆ మేరకు పంచాయతీరాజ్ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు పోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.
- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ప్రీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, గడ్డం వివేక్‌లతో కలిసి ఆయా శాఖల సమావేశాలు నిర్వహించారు.
- స్థలాలు అందుబాటులో ఉన్నచోట తహసీల్దార్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాలు కలిపి నిర్మించే అవకాశాలు పరిశీలించాలని సూచించారు.
- అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు.
- చిన్నారుల మెదడు బలంగా ఎదిగేందుకు అవసరమైన పౌష్టిక ఆహారంతో పాటు బోధనా పద్ధతులతో వారికి తర్ఫీదు ఇవ్వాలని సూచించారు.



- ఉపాధి కల్పించే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులు రూపొందించాలని, గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా ఎంఓయూ కుదుర్చుకున్న కంపెనీలను సంప్రదించి అందుకు అనుగుణంగా ఏటీసీ సెంటర్లలో కోర్సులు ప్రవేశపెట్టాలని సూచించారు.

రాబోయే మూడు సంవత్సరాల్లో రాష్ట్రంలో శాశ్వత భవనాలు లేని గ్రామ పంచాయతీలు అన్నింటికీ శాశ్వత భవనాలు నిర్మించాలని ఆ మేరకు పంచాయతీరాజ్ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు పోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ప్రీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, గడ్డం వివేక్‌లతో కలిసి మిగతా 2లో

## రాష్ట్రాన్ని చంద్రబాబు అప్పుల ఊబిలోకి నెట్టారు

- బడ్జెట్‌లో అన్నీ మోసపూరిత అంకెలే ఉన్నాయన్న జగన్
- తాము ఐదేళ్లలో చేసిన అప్పుల కంటే రెండేళ్లలో చంద్రబాబు ఎక్కువ చేశారని ఆరోపణ
- ట్రెజరీలో మినిమం బ్యాలెన్స్ కూడా ఉండటం లేదని విమర్శ



అమరావతి: ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చిందని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బడ్జెట్ గణాంకాల నుంచి అవినీతి వరకు పలు అంశాలపై గణాంకాలతో సహా విమర్శలు గుప్పించారు. మిగతా.. 2లో


## ఇరాన్, అమెరికా యుద్ధాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయానికి ఉపయోగించుకుంటోంది

ప్రవాస భారతీయుల పరిస్థితి దిగజారేలా కాంగ్రెస్ బాధ్యతారాహిత్య ప్రకటనలు చేస్తోందని ఆగ్రహం

గల్ఫ్‌లోని పరిస్థితుల కారణంగా మన ఆందోళన సహజమేనన్న ప్రధానమంత్రి

లక్షలాది మంది భారతీయులు అక్కడ పని చేస్తున్నారన్న మోదీ

గల్ఫ్ దేశాల్లో ఉన్న భారతీయులను ఒంటరిగా వదలం అన్న నరేంద్ర మోదీ



ఢిల్లీ: ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధాన్ని కాంగ్రెస్ పార్టీ మన దేశంలో రాజకీయానికి ఉపయోగించుకుంటోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళ పర్యటనలో ఉన్న ఆయన ఎర్నాకులంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, పశ్చిమాసియా దేశాల్లోని ప్రవాస భారతీయుల పరిస్థితి మరింత దిగజారేలా రెచ్చగొట్టే, బాధ్యతారాహిత్య ప్రకటనలు చేస్తోందని మిగతా.. 2లో

## భారత్ వస్తున్న నౌకపై హోర్ముజ్ జలసంధి వద్ద దాడి.. ముగ్గురు అదృశ్యం

ఢిల్లీ: హోర్ముజ్ జలసంధి గుండా ప్రయాణిస్తున్న థాయ్ జెండా కలిగిన కార్గో నౌక గుజరాత్‌లోని కాండ్లా ఓడరేవుకు వస్తుండగా దాడి జరిగింది. ఈ కార్గో నౌక యూఏఈలోని పోర్టు నుంచి బయలుదేరి హోర్ముజ్ జలసంధి మీదుగా ప్రయాణిస్తున్నప్పుడు ఈ దాడి జరిగినట్లు రాయల్ థాయ్ నేవీ వెల్లడించింది. ఈ ఘటనలో ముగ్గురు సిబ్బంది కనిపించకుండా పోయారు. మయూరీ నారీ అనే ఆ థాయ్ నౌక ఇరాన్‌కు సమీపంలో ప్రయాణిస్తున్న సమయంలో ఆ నౌక వెనుక భాగం నుండి దాడికి గురైందని రాయల్ థాయ్ నేవీ తెలిపింది. ఈ నౌక యూఏఈలోని ఖలీఫా పోర్ట్ నుంచి కాండ్లా పోర్టుకు బయలుదేరిందని, హోర్ముజ్ వద్ద దాడికి గురి కావడంతో నౌక నుంచి దట్టమైన పొగలు వచ్చాయని వెల్లడించింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలను కూడా విడుదల చేసింది. ఈ దాడికి గల కారణాలపై దర్యాప్తు జరుపుతున్నట్లు రాయల్ థాయ్ నేవీ పేర్కొంది. దాడి జరిగిన సమయంలో నౌకలో 23 మంది సిబ్బంది ఉన్నారని, 20 మంది నావికులను ఒమన్ నౌకాదళం రక్షించినట్లు తెలిపింది. గల్లంతైన ముగ్గురి ఆచూకీని గుర్తించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించింది. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఈ దాడి ఇరాన్ చేసినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి.

## గ్యాస్ కొరత లేదు.. ఆందోళన వద్దు.. కేంద్రం కీలక ప్రకటన

ఢిల్లీ: ఇరాన్ యుద్ధం కారణంగా మధ్యప్రాచ్యంలో నెలకొన్న తీవ్ర సంక్షోభం ఇంధన సరఫరా వ్యవస్థపై ప్రభావం చూపుతున్న వేళ, కేంద్ర ప్రభుత్వం పటిష్ఠమైన చర్యలకు ఉపక్రమించింది. దేశీయ అవసరాల కోసం రెండు భారీ ద్రవరూప సహజ వాయువు (రాచీ+) కార్గోలు భారత్‌కు బయలుదేరినట్లు ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. గ్యాస్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూసేందుకు, ప్రభుత్వం అత్యవసర సేవల చట్టాన్ని ప్రయోగించి కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయంపై పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ మీడియాతో మాట్లాడారు. "ప్రస్తుతం ముడిచమురు సరఫరాకు ఎలాంటి ఢోకా లేదు. గతంలో హోర్ముజ్ జలసంధి మార్గం నుంచి 55 శాతం దిగుమతులు జరిగేవి. ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా 75 శాతం దిగుమతులు చేసుకుంటున్నాం. ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు వేర్వేరు దేశాల నుంచి ముడిచమురును సమీకరిస్తున్నాయి" అని ఆమె వివరించారు. మధ్యప్రాచ్య సంక్షోభంతో ప్రజలు ఆందోళన చెంది ఎల్పీజీ సిలిండర్లను ముందుగానే బుక్ చేసుకుంటున్నారని, అయితే ఆ అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. సాధారణంగా 2.5 రోజుల్లోనే సిలిండర్ డెలివరీ అవుతోందని, ఎలాంటి కొరత లేదని భరోసా ఇచ్చారు. ఇరాన్ దాడుల కారణంగా ఖతార్ గ్యాస్ ఉత్పత్తిని నిలిపివేయడంతో సరఫరాపై ఆందోళనలు మొదలయ్యాయి. భారత్‌కు అతిపెద్ద ఎల్ఎన్‌జీ సరఫరాదారు ఖతార్ కావడం గమనార్హం. ఈ పరిణామాలతో సరఫరాదారులు 'ఫోర్స్ మేజర్' నిబంధనలను అమలు చేయడంతో సుమారు 47.4 ఎంఎంఎస్ఎంసీఎం గ్యాస్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దేశ మొత్తం గ్యాస్ వినియోగం రోజుకు 189 ఎంఎంఎస్ఎంసీఎం కాగా, ఇందులో 97.5 ఎంఎంఎస్ఎంసీఎం దేశీయంగా ఉత్పత్తి అవుతోంది. అయితే, ప్రభుత్వం తీసుకున్న చర్యలతో దేశీయ ఎల్పీజీ ఉత్పత్తి 25 శాతం పెరిగిందని, రిఫైనరీలు 100 శాతానికి పైగా సామర్థ్యంతో పనిచేస్తున్నాయని సుజాత శర్మ తెలిపారు. మరోవైపు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి సైతం మంగళవారం మాట్లాడుతూ, వంట గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని ప్రజలకు హామీ ఇచ్చారు. అత్యవసర సేవల చట్టం కింద, ఇళ్లలో వినియోగించే పైప్డ్ గ్యాస్ , రవాణాకు వాడే సీఎన్‌జీ , ఎల్పీజీ ఉత్పత్తికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. వీటిని "ప్రయారిటీ సెక్టార్-1"గా వర్గీకరించి, ఎట్టిపరిస్థితుల్లోనూ సరఫరా కొనసాగించాలని స్పష్టం చేసింది. ఇంధన భద్రతకు సంబంధించి పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని, అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కేంద్రం పేర్కొంది.

## అమెరికా మిత్ర దేశాల్లోని టెక్ స్థావరాలను లక్ష్యంగా చేసుకోనున్న ఇరాన్

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్‌తో సంబంధం ఉన్న అమెరికా టెక్ కంపెనీల మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయాలని ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్జీసీ) నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇరాన్‌పై దాడి కోసం ఈ సంస్థల సాంకేతికతను ఉపయోగిస్తున్నందున వీటిని లక్ష్యంగా చేసుకున్నట్లు ఐఆర్జీసీ అనుబంధ వార్తా సంస్థ తస్నీం న్యూస్ ఏజెన్సీ తెలిపింది. ప్రముఖ సెర్చింజన్ సంస్థ గూగుల్, మైక్రోసాఫ్ట్, ఐబీఎం, ఎన్విడియా, ఒరాకిల్, పాలంటీర్ వంటి టెక్ సంస్థలు, గల్ఫ్ దేశాల్లో క్లౌడ్ ఆధారిత సేవలు అందిస్తున్న కొన్ని కార్యాలయాలు ఈ జాబితాలో ఉన్నట్లు తెలిపింది. అమెరికా, ఇజ్రాయెల్‌లకు సంబంధించిన బ్యాంకులు, ఆర్థిక సంస్థలను లక్ష్యంగా చేసుకుంటామని పేర్కొంది. ఇందుకోసం శత్రువులు తమకు స్వేచ్ఛ కల్పించారని అన్నారు. ఆయా ప్రదేశాలకు ఒక కిలోమీటరు పరిధిలో ప్రజలు ఉండవద్దని ఇరాన్ హెచ్చరించింది.


## ప్రభుత్వం పని చేసేది బిలియనీర్ల కోసం కాదు

అమరావతి: మన ప్రభుత్వం పనిచేసేది బిలియనీర్లు, ట్రిలియనీర్ల కోసం కాదనే విషయం అందరూ గుర్తుంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. 6వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి ప్రాంతంలో రోడ్లకు ఇరువైపులా చెట్లు, పూలతో రహదారులు అత్యంత రమణీయంగా ఉన్నాయని, ఇతర ప్రాంతాల్లో కూడా అందంగా మార్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాలనలో సాంకేతికతను మరింత తీసుకువచ్చేలా కార్యాచరణ ఉండాలని సూచించారు. డేటా డ్రైవెన్ గవర్నెన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం కూడా గణనీయంగా పెరగాలని అన్నారు. డిజిటల్ లిటరసీని పెంచాలని ఈ సంవత్సరం లక్ష్యంగా పెట్టుకుందామని సూచించారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌ను కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. సెప్టెంబర్‌లో ప్రాజెక్టులు పూర్తి చేసి యాక్షన్ టేకెన్ రిపోర్టు అందరిముందు పెడతామని ముఖ్యమంత్రి అన్నారు. అందుకు అనుగుణంగానే కలెక్టర్లు పెట్టుబడుల ప్రతిపాదనలకు సంబంధించిన ప్రాజెక్టులపై వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ప్రాజెక్టులన్నీ వచ్చే బాధ్యతను జిల్లా కలెక్టర్లు తీసుకోవాలని పేర్కొన్నారు. మార్చి 23వ తేదీన ఆర్సెలార్మిట్టల్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులు కూడా త్వరలో ప్రారంభమవుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. 2028 మార్చిలోగా పూర్తి చేసేలా లక్ష్యం నిర్దేశించుకున్నట్లు తెలిపారు. కొప్పర్తి, ఓర్వకల్లు లాంటి ప్రాంతాలు పారిశ్రామిక క్లస్టర్లుగా తయారు కావాలని ముఖ్యమంత్రి అన్నారు. 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రజల్లోకి ప్రభుత్వ విధానాలు సమర్థంగా వెళ్లాలని కలెక్టర్లకు సూచించారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై చర్చ జరగాలని చంద్రబాబునాయుడు అన్నారు. పీ4 కూడా ఒక గేమ్ ఛేంజర్ అని, కానీ రావడానికి కొంత సమయం పడుతుందని అన్నారు. దీని వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. కలెక్టర్లు పీ4ను మానిటర్ చేయాలని ముఖ్యమంత్రి కోరారు. 2047 నాటికి రూ.55 లక్షల తలసరి ఆదాయం మన లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం పని చేసేది మిలియనీర్లు లేదా బిలియనీర్ల కోసం కాదని పేదల అభ్యున్నతి కోసమని ముఖ్యమంత్రి అన్నారు. మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులు స్వయం బ్రాండ్‌తో మార్కెటింగ్ చేసేలా దృష్టి పెట్టాలని అన్నారు. ఇరాన్ సహా ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న యుద్ధ ప్రభావాలు మనపై కూడా పరోక్షంగా పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రవాసాంధ్రులు వేర్వేరు దేశాల్లో విస్తరించి ఉన్నారని అన్నారు. కొన్ని ఉత్పత్తుల ధరలు పెరుగుతుంటే, గుడ్లు, అరటి పండు లాంటి ఉత్పత్తుల ధరలు పడిపోతున్నాయని అన్నారు. ప్రత్యామ్నాయ మార్కెట్లకు మన ఉత్పత్తులు చేరుకోవాలని అన్నారు.

## గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తతలు తెలంగాణ వాసుల పాలిట శాపంగా మారాయి

హైదరాబాద్: గల్ఫ్ దేశాల్లో కొనసాగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచ శాంతికి ముప్పుగా మారడమే కాకుండా, అక్కడున్న భారతీయులు, తెలంగాణ వాసుల పాలిట శాపంగా మారాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, యుద్ధ క్షేత్రంలో నిరపరాధులైన చిన్నపిల్లలు, సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ అశాంతి త్వరగా ముగిసి అంతటా శాంతి వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లో జీవనోపాధి పొందుతున్న భారతీయులు, అందునా తెలంగాణ వాసులు ప్రస్తుత పరిస్థితుల్లో అనేక ఇబ్బందులు పడుతున్నారని హరీశ్ రావు గుర్తుచేశారు. యుద్ధం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, దీనివల్ల పేద, మధ్యతరగతి ప్రజల పరిస్థితి దయనీయంగా మారుతోందని పేర్కొన్నారు. కేవలం అంతర్జాతీయ పరిస్థితులే కాకుండా, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా ఆయన ఈ సందర్భంగా విమర్శలు గుప్పించారు. ముస్లిం సమాజానికి కాంగ్రెస్ ఇచ్చిన హామీలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని హరీశ్‌రావు మండిపడ్డారు. ఇమామ్‌లు, మౌజన్‌లకు అందాల్సిన నెలసరి భత్యాలను ప్రభుత్వం చెల్లించకుండా ఎగ్గొడుతోందని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం పేదలకు రూ. 5 వేల ఆర్థిక సాయం అందించగా, కాంగ్రెస్ దానిని రూ. 10 వేలకు పెంచుతామని చెప్పి ఇప్పుడు మొహం చాటేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహా పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## దానం, కడియంలకు క్లీన్ చిట్ ఇవ్వడంపై కేటీఆర్ ఫైర్



హైదరాబాద్: ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇచ్చిన క్లీన్ చిట్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కార్చిచ్చు రాజేసింది. దానం నాగేందర్, కడియం శ్రీహరిలపై దాఖలైన పిటిషన్లను స్పీకర్ కొట్టివేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని ప్రజాస్వామ్యంపై జరిగిన బహిరంగ దాడిగా కేటీఆర్ అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ మీద ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికే క్లీన్ చిట్ ఇవ్వడం అంటే ప్రజల తీర్పును అపహాస్యం చేయడమేనని ఆయన మండిపడ్డారు. అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థలను వాడుకుంటున్నారని, ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ ఉన్నాయని ఆయన ప్రశ్నించారు. ఇది కేవలం ఒక తీర్పు కాదని, పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించే చర్య అని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఆయన హెచ్చరించారు.

## మల్టీ మిలియన్ డాలర్ల కంపెనీ వంటి బ్రాండింగ్ డ్వాక్రా ఉత్పత్తులకు అవసరం

అమరావతి: మన దేశంలో మల్టీ మిలియన్ డాలర్ల కంపెనీ ఉత్పత్తులకు ఎలాంటి బ్రాండింగ్ లభిస్తుందో డ్వాక్రా ఉత్పత్తులకు అదే స్థాయిలో బ్రాండింగ్ తెచ్చేలా కృషి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. 6వ జిల్లాల కలెక్టర్ల సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్వాక్రా, మెప్మాలోని స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను స్వయం పేరిట బ్రాండింగ్ చేశామని అన్నారు. దీని కోసం లోగోను సిద్ధంచేశామని అన్నారు. అమూల్ తరహాలోనే సహకార విధానంలో ఉత్పత్తులకు మార్కెటింగ్ జరగాలని అన్నారు. అమూల్ పాడి రైతుల భాగస్వామ్యంతో నడుస్తోందని గుర్తు చేశారు. బిలియన్ డాలర్ల కంపెనీకి ఉన్నంత క్రెడిబులిటీ డ్వాక్రా మహిళలకు ఉందని అన్నారు. డ్వాక్రా మహిళలు తీసుకునే రుణాలను తప్పకుండా తిరిగి చెల్లిస్తారని ఆయన అన్నారు. డ్వాక్రా మహిళలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు వస్తాయని తెలిపారు. ఇంతటి క్రెడిబులిటీ ఉన్న డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు బ్రాండ్ ఎస్టాబ్లిష్ చేయగలిగితే అద్భుతంగా ఉంటుందని అన్నారు. బ్రాండ్ లేకపోతే ఉత్పత్తి విలువ సగానికి తగ్గిపోతుందని అన్నారు. గ్లోబల్ మార్కెట్టుకు చేరేలా డ్వాక్రా ఉత్పత్తుల ప్రమాణాలు పెరగాలని అన్నారు. ఈ ఉత్పత్తులకు ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ కూడా ఉండేలా చూడాలని అన్నారు. 28 జిల్లాలు, 28 బ్రాండ్లను రూపొందించి పోటీని పెంచాలని సూచించారు. స్వయం బ్రాండ్ ఎస్టాబ్లిష్ కావాలంటే నాణ్యతా ప్రమాణాలే అత్యంత కీలకమని అన్నారు.

## ఇరాన్, అమెరికా యుద్ధాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయానికి ఉపయోగించుకుంటోంది

మొదటి పేజి తరువాయి



కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. గల్ఫ్‌లోని పరిస్థితుల కారణంగా మనం ఆందోళన చెందడం సహజమేనని, అక్కడ లక్షలాది మంది భారతీయులు పని చేస్తున్నారని గుర్తు చేశారు. కానీ ఇక్కడ అధికారంలో ఉన్నది బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే అని అందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. మన పౌరులు విదేశాల్లో చిక్కుకున్నప్పుడల్లా వారి క్షేమం కోసం వనరులన్నీ ఉపయోగిస్తుంటామని అన్నారు. మన పౌరులను ఎప్పుడూ ఒంటరిగా వదిలేసేది లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లోని మన వారికి అవసరమైన సహాయం అందేలా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని వెల్లడించారు. అక్కడి మన దేశ రాయబార కార్యాలయాలు మన పౌరులకు 24 గంటలు అందుబాటులో ఉంటున్నాయని తెలిపారు. మన మిత్ర దేశాలు భారతీయులను జాగ్రత్తగా చూసుకుంటున్నట్లు తెలిపారు. ఇలాంటి సంక్షోభ సమయంలో కాంగ్రెస్ పార్టీ మాత్రం రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేలా కాంగ్రెస్ పార్టీ మాట్లాడటం దురదృష్టకరమని అన్నారు. ఈ ప్రచారం కోసం వారు అవసరమైతే రీల్స్ కూడా చేస్తారేమోనని ఎద్దేవా చేశారు. ఆత్మనిర్భర్ భారత్‌ను నిర్మించేందుకు, మేకిన్ ఇండియాను బలోపేతం చేయడానికి పెట్రోలియం రంగాన్ని విస్తరించడం ఎంతో కీలకమని అన్నారు. ఈ యుద్ధం స్వావలంబన అవశ్యకతను మరోసారి నొక్కి చెప్పిందని అన్నారు.

## తెలంగాణ నూతన గవర్నర్‌గా శివ్ ప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం

మొదటి పేజి తరువాయి



తెలుగులో ప్రమాణం చేసి అక్కడున్న వారందరినీ ఆశ్చర్యపరిచారు. ఈయన తెలంగాణకు నాల్గవ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. వీరితో పాటు హిమాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ బి.శివధర్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం గవర్నర్ శుక్లాకు ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఈ నెల 16వ తేదీ నుంచి రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అదే రోజున ఉభయ సభలను ఉద్దేశించి కొత్త గవర్నర్ ప్రసంగించనున్నారు. గతవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న శుక్లాను తెలంగాణకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు తెలంగాణ గవర్నర్‌గా ఉన్న జిష్ణు దేవ్ వర్మను మహారాష్ట్రకు గవర్నర్‌గా నియమించారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌కు చెందిన శివ్ ప్రతాప్ శుక్లా, విద్యార్థి దశ నుంచే ఏబీవీపీలో చురుకుగా పనిచేశారు. 1989లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంలో పలు కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహించారు. అనంతరం 2016లో రాజ్యసభకు ఎన్నికై, కేంద్రంలోని మోదీ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా కూడా సేవలు అందించారు. 2023 ఫిబ్రవరిలో హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు.

## రాష్ట్రాన్ని చంద్రబాబు అప్పుల ఊబిలోకి నెట్టారు

మొదటి పేజి తరువాయి

పరిపాలనాదక్షుడిగా బిల్డప్ ఇస్తున్న చంద్రబాబు, వాస్తవానికి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అన్నీ మోసపూరిత అంకెలే ఉన్నాయని జగన్ ఆరోపించారు. కాగ్ నివేదికను ఉదహరిస్తూ.. ప్రభుత్వం చూపిస్తున్న లెక్కలకు, వాస్తవాలకు పొంతన లేదని విమర్శించారు. "మేము ఐదేళ్లలో చేసిన అప్పుల కంటే చంద్రబాబు రెండేళ్లలోనే ఎక్కువ అప్పులు చేశారు" అని జగన్ ఫైర్ అయ్యారు. వైసీపీ హయాంలో కోవిడ్ కష్టాల్లో కూడా ఎన్బీసీ (నెట్ బారోయింగ్ సీలింగ్ ) పరిమితిని దాటలేదని, కానీ చంద్రబాబు అధికారంలోకి రాగానే నెట్ బారోయింగ్ సీలింగ్ దాటి విచ్చలవిడిగా అప్పులు చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే రూ. 3.31 లక్షల కోట్ల అప్పులు దాటేసిందని, జీఎస్డీపీ లో అప్పుల శాతం 5.089కి పెరిగిందని గణాంకాలు వివరించారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం పడిపోవడానికి 'దోచుకో.. పంచుకో.. తినుకో..' అనే విధానమే కారణమని జగన్ విమర్శించారు. లిక్కర్ మాఫియా నుంచి భూములు కట్టబెట్టడం వరకు అన్నింటా అవినీతి జరుగుతోందని ఆరోపించారు. విశాఖలో రూ. 5 వేల కోట్ల విలువైన భూములను చంద్రబాబు తన బంధువులకు కట్టబెట్టారని, రియల్ ఎస్టేట్ సంస్థలకు తక్కువ ధరకు భూములు ఇస్తున్నారని ఆరోపించారు. ఫలితంగా ట్రెజరీలో మినిమం బ్యాలెన్స్ కూడా ఉండటం లేదని, ఏడాదిలో కేవలం 8 రోజులు మాత్రమే కనీస నిల్వలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. 16 రోజుల అసెంబ్లీ సమావేశాల వల్ల ప్రజలకు జరిగిన మేలు సున్నా అని జగన్ అన్నారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకపోగా, గతంలో తాము ఇచ్చిన పథకాలను కూడా రద్దు చేశారని మండిపడ్డారు.

## పాలనలో మార్పు రావాలి.. పరిశుభ్రతపై దృష్టి పెట్టండి

మొదటి పేజి తరువాయి

ఈ సమావేశంలో స్వచ్ఛాంధ్ర, పాలనలో సాంకేతికత వినియోగం, సచివాలయ సిబ్బంది సర్దుబాటు, కౌలు రైతుల సమస్యలపై సీఎం చంద్రబాబు పలు కీలక ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. ఇటీవల తాను కాకినాడ, సామర్లకోటలో పర్యటించినప్పుడు రోడ్ల పక్కన చెత్త కనిపించిందని, కొన్ని ప్రాంతాల్లో స్వచ్ఛాంధ్రపై సీరియస్‌నెస్ కొరవడిందని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్లు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల కోసం నగరాలు, పట్టణాలు ఒకదానికొకటి పోటీ పడాలని సూచించారు. పరిశుభ్రత మన సంస్కృతిలో భాగమని, ఆరోగ్యానికి ఇది చాలా కీలకమని గుర్తుచేశారు. గ్రామ, వార్డు సచివాలయాల్లోని సిబ్బంది సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవడం లేదని, ముఖ్యంగా మహిళా పోలీసుల సేవలు వృథా అవుతున్నాయని సీఎం పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, అవసరాన్ని బట్టి సిబ్బందిని ఆర్ అండ్ బి, హెల్త్, మున్సిపల్ వంటి ఇతర శాఖలకు సర్దుబాటు చేసే పూర్తి అధికారాలను కలెక్టర్లకు అప్పగిస్తున్నట్టు ప్రకటించారు. సిబ్బంది బదిలీలు సిఫార్సుల ఆధారంగా కాకుండా, రేషనలైజేషన్ ప్రకారమే పారదర్శకంగా జరగాలని స్పష్టం చేశారు. కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయడంలో ఎలాంటి నిబంధనలు అడ్డంకిగా ఉన్నా వాటిని వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయంతో పాటు ఉద్యాన, పశుసంవర్ధక రంగాల వైపు రైతులను ప్రోత్సహించాలన్నారు. యూరియా వాడకాన్ని తగ్గించేందుకు నానో యూరియాను ఉచితంగా అందించే అవకాశాన్ని పరిశీలించాలని, దీనిపై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని సూచించారు. ఈ నెల 16, 17, 18, 23, 24, 25 తేదీల్లో 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు. పాలనలో ఏఐ, బ్లాక్ చైన్, ఐఓటీ వంటి డీప్ టెక్నాలజీ వినియోగాన్ని పెంచడం ద్వారా వేగంగా, తక్కువ వ్యయంతో ఫలితాలు సాధించవచ్చని సీఎం తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగానికి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని తప్పనిసరి అర్హతగా చేర్చాలని సాధారణ పరిపాలన శాఖను ఆదేశించారు. ప్రతి జిల్లాలో హెచ్‌ఆర్ ఇనిస్టిట్యూట్, ఆర్టీజీఎస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకుని పనితీరును మెరుగుపరుచుకోవాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

## ఉగాదికి సామూహిక గృహప్రవేశాలు.. ఏపీ సీఎం చంద్రబాబు ప్రకటన




అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో ఉగాది కానుకగా సామూహిక గృహప్రవేశ కార్యక్రమం నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2.50 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందని ఆయన తెలిపారు. ఈ మేరకు ఈ రోజు సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ పాలనలో గడిచిన 20 నెలల్లో కీలకమైన పాలనా మార్పులు తీసుకొచ్చినట్లు చెప్పారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు తీసుకొచ్చామని గుర్తుచేశారు. ప్రభుత్వం తీసుకొచ్చే విధానాలు, పథకాలు దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయని.. సూపర్ సిక్స్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలని, పథకాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని కలెక్టర్లకు సీఎం చంద్రబాబు సూచించారు. నిర్దేశిత లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రభావవంతంగా, ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా అమలు చేయాలని చెప్పారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో విద్యుత్ చార్జీలను మరింత తగ్గిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ట్రూఅప్ పేరిట ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపారని చంద్రబాబు విమర్శించారు. కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టాక ట్రూడౌన్ చేశామని, విద్యుత్ చార్జీల భారం మరింత తగ్గించేందుకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

## గ్రామీణాభివృద్ధి, చిన్నారుల సంక్షేమానికి ప్రాధాన్యం

ఆయా శాఖల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, స్థలాలు అందుబాటులో ఉన్నచోట తహసీల్దార్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాలు కలిపి నిర్మించే అవకాశాలు పరిశీలించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. చిన్నారుల మెదడు బలంగా ఎదిగేందుకు అవసరమైన పౌష్టిక ఆహారంతో పాటు బోధనా పద్ధతులతో వారికి తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. ఉపాధి కల్పించే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులు రూపొందించాలని, గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా ఎంఓయూ కుదుర్చుకున్న కంపెనీలను సంప్రదించి అందుకు అనుగుణంగా ఏటీసీ సెంటర్లలో కోర్సులు ప్రవేశపెట్టాలని సూచించారు. క్యూర్, ప్యూర్, రేర్ పాలసీకి అనుగుణంగా వచ్చే పరిశ్రమలను దృష్టిలో పెట్టుకుని అందుకు అనుగుణంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులు ప్రవేశపెట్టాలని, స్కిల్ యూనివర్సిటీతో అనుసంధానం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక మైనింగ్ ట్రైబల్ ఏజెన్సీల ద్వారా మాత్రమే జరగాలని ఈ క్రమంలో ఏజెన్సీలకు ఐటీడీఏల నుంచి పూర్తిస్థాయిలో సహకారం అందించాలని వారిని ఆర్థికంగా బలోపేతం చేసి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులకు సూచించారు. ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్థికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, సీసీఎల్ఏ సెక్రటరీ లోకేష్ కుమార్, మహిళా, శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనిత రామచంద్రన్, దివ్య దేవరాజ్, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, గృహ నిర్మాణ శాఖ సెక్రటరీ గౌతం, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. కోట్లాది ప్రజలతో ప్రత్యక్ష సంబంధం కలిగిన శాఖలు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కలు పేర్కొన్నారు. ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మహిళలు, చిన్నారుల సంక్షేమం కోసం ఈ శాఖలకు బడ్జెట్‌లో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలపై భట్టి విక్రమార్క, సీతక్కల ఆధ్వర్యంలో ప్రీ బడ్జెట్ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరై బడ్జెట్ ప్రతిపాదనలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం, అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా భవనాల నిర్మాణం వంటి అంశాలకు బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు చేయనున్నామన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన సేవలు అందేలా అవసరమైన నిధులు సమకూర్చే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, సమగ్ర అభివృద్ధి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్న అంశాలని మంత్రులు స్పష్టం చేశారు. ముఖ్యంగా చిన్నారుల సంక్షేమం, పోషకాహార కార్యక్రమాల అమలుకు గత ఏడాది బడ్జెట్‌తో పోలిస్తే మరింత ఎక్కువ నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలతో అనుబంధంగా కొత్త అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. చిన్నారుల విద్య, పోషణ, సంరక్షణ ఒకే వేదికపై అందేలా ఈ కేంద్రాలను అభివృద్ధి చేయడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం కోతలు విధిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆ లోటును భర్తీ చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గకుండా ఉండేలా రాష్ట్రం నుంచి అవసరమైన నిధులు కేటాయించి పథకం అమలు కొనసాగేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, చిన్నారుల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకనుగుణంగా ఆయా శాఖలకు బడ్జెట్ కేటాంపులుంటాయని మంత్రులు తెలిపారు. సుదీర్ఘంగా చర్చించారు. ఈ మిషన్ ద్వారా రాబోయే పదేళ్లలో రూ.50,000 కోట్ల పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు, 40,000 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం కావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేవలం వనరులను వెలికితీయడమే కాకుండా, వాటికి విలువ జోడించడం (వాల్యూ ఎడిషన్)పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రేర్ మినరల్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం, ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్రంలోని వనరులపై పూర్తి అవగాహన పెంచుకోవడంతో పాటు, భవిష్యత్ డిమాండ్‌కు అనుగుణంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా, రాష్ట్రంలోని తీరప్రాంతంలో లభించే బీచ్ సాండ్ మినరల్స్ దేశంలోనే అత్యంత విలువైనవని అధికారులు సీఎంకు వివరించారు. వీటిలో ప్రధానంగా ఇల్మెనైట్, రుటైల్, జిర్కాన్, మోనాజైట్, గార్నెట్, సిల్లిమనైట్ వంటి వ్యూహాత్మక ప్రాధాన్యమున్న ఖనిజాలు ఉన్నట్లు తెలిపారు. ఈ బీచ్ సాండ్ మినరల్స్ నుంచి వచ్చే ఉత్పత్తులు పెయింట్స్, కాస్మెటిక్స్, ఫార్మా రంగాలతో పాటు ఏరోస్పేస్, రక్షణ, శస్త్రచికిత్స పరికరాలు, సెరామిక్స్, ఎలక్ట్రానిక్స్, అణు ఇంధనం, అణు రియాక్టర్ల విడిభాగాల తయారీ వంటి అత్యంత కీలకమైన పరిశ్రమలకు అవసరమని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ ఖనిజ సంపదను సమర్థంగా వినియోగించుకునేందుకు రాష్ట్రంలో మూడు ముఖ్యమైన ప్రాసెసింగ్ పార్కులను ఏర్పాటు చేయాలని అధికారులు ప్రతిపాదించారు. శ్రీకాకుళంలో టైటానియం పార్క్ (ఏడాదికి 15 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యం), అనకాపల్లిలో రేర్ ఎర్త్ కారిడార్ (ఏడాదికి 25,000 టన్నుల ఉత్పత్తి లక్ష్యం), మచిలీపట్నంలో సమగ్ర టైటానియం, రేర్ ఎర్త్ కారిడార్‌లను ఏర్పాటు చేయాలని తమ ప్రతిపాదనలను సీఎం ముందుంచారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, గనులు, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో సీఆర్డీఏ అథారిటీ 59వ సమావేశం ప్రారంభమయింది.

# టీడీపీ మండల కార్యదర్శి గోవిందు గౌడ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

:- 20 ఏళ్లుగా నిరంతరాయంగా కొనసాగుతున్న సేవా సంప్రదాయం

:- సకల జనుల క్షేమం కోసమే..ఉపవాస దీక్షలు అని వ్యాఖ్య

:- కుల మతాలకతీతంగా అందరూ ఐక్యమత్యంగా ఉండాలని పిలుపు

**హోళగుంద, మార్చ్ 12, స్ఫూర్తి న్యూస్** - హోళగుంద మండల కేంద్రంలోని రాజానగర్ కాలనీలో గల నూరానీ జామియా మసీదు లో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం,దూదేకుల సోదరులందరూ ఐక్యంగా జరుపుకునే ఈ ఇఫ్తార్ విందును టిడిపి మండల కార్యదర్శి గోవింద్ గౌడ్ గత 20 సంవత్సరాలుగా ఒక సంప్రదాయంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం రాజా నగర్ కాలనీ నూరాని మసీదులో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్, యువ నాయకులు రాజేంద్ర గౌడ్, భువనేష్ గౌడ్, ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం, గోవిందు గౌడ్ గారు విందును ప్రారంభించారు. ఈ సందర్భంగా గోవిందు గౌడ్ గారు మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక అని, కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలన్నదే ఈ విందు ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దూదేకుల పెద్దలు గోవిందు గౌడ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో టిడిపి నాయకులు పీరన్న ,చినిగి సాబ్, హుస్సేన్ పీరా, సులేమాన్, పీర్‌సాబ్,ఉసేని,దూదేకుల పెద్దలు, మత గురువులు, టిడిపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# ప్రజల ఆకాంక్షలే... వైసిపి పార్టీ అజెండా

:- హోళగుందలో ఘనంగా వైసీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

:- పెద్ద ఎత్తున పాల్గొన్న వైసీపీ మండల నాయకులు కార్యకర్తలు

:- ప్రజా సంక్షేమమే వైసీపీ పార్టీ ధ్యేయం అని వ్యాఖ్య


**హోళగుంద,మార్చ్ 12, స్ఫూర్తి న్యూస్** - ప్రజల సంక్షేమమే వైఎస్ఆర్సిపి పార్టీ ధ్యేయమని,జగనన్న మాటే వైసీపీ నాయకులకు,కార్యకర్తలకు శాసనం అని,జన సంక్షేమ పథకాలే మార్గదర్శనం అని మండల వైఎస్సార్సీపి నాయకులు కార్యకర్తలు స్పష్టం చేశారు. గురువారం మండల కేంద్రమైన హోళగుందలో వైసీపీ కన్వీనర్ షఫీఉల్లా ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద ఉన్న దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు .ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 12న వైసీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకల నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. పార్టీ విజయవంతంగా 15 వసంతాలు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగుపెడుతోందని వారు తెలిపారు. విశ్వసనీయతకు మారుపేరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని,పార్టీ విలువలు మరియు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడాన్ని మన జెండా.. ప్రజల అజెండా ప్రజల ఆకాంక్షలే పార్టీ ధ్యేయమని తెలిపారు. ఈ సందర్భంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 15 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో పార్టీ వెంట నడిచిన ప్రతి కార్యకర్తకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోగిలతోట శేషప్ప, ఎంపీపీ తనయుడు ఈసా, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే గిరి,కెంచప్ప,సింధువాలం హనుమప్ప, మల్లయ్య, మల్లికార్జున, లింగంపల్లి క్రిష్టప్ప, మహమ్మద్, రహమతుల్లా, మల్లయ్య, పులి మగ్రి స్వామి, ముజామిల్, వెంకటేష్, తవాఫ్, మార్లమడికి చంద్ర, రఫీక్, దిడ్డి ఆంజనేయులు, రహంతుల్లా, చాకలి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.






# దేవనకొండ సీఐను మర్యాదపూర్వకంగా కలిసిన స్థానికులు






సిఐ ను సన్మానిస్తున్న ఆర్.ఎం.పి కొత్తపేట ఆర్ఎంపి రంగముని

- శాలువా, పూలమాలతో సన్మానం
- పోలీసు శాఖ సేవలను అభినందించిన నాయకులు
- శాంతి భద్రతల కోసం కలిసి పనిచేయాలని ఆకాంక్ష

**దేవనకొండ, మార్చి 12 (స్ఫూర్తి పత్రిక):** దేవనకొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను స్థానిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ చేస్తున్న సేవలను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు మండలంలో శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించేందుకు పోలీసులు చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. ప్రజలు మరియు పోలీసు శాఖ మధ్య సమన్వయం కొనసాగితే సమాజంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం అవుతాయని అభిప్రాయపడ్డారు. అలాగే స్థానిక సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖకు ప్రజల సహకారం కూడా అవసరమని వారు తెలిపారు. పోలీసు శాఖతో ప్రజలు సమన్వయంతో పనిచేస్తే మండలంలో శాంతి భద్రతలు మరింత బలపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు బడిగింజల రంగన్న, కొత్తపేట ఆర్ఎంపీ రంగముని, రిపోర్టర్ శ్రీకాంత్, జేఆర్డీ ల్యాబ్‌కు చెందిన శెట్టి బలిజ జాన్, కొత్తపేట దర్గాప్ప, మంజునాథ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ పారిశ్రామిక మహిళలకు చీరలు పంపిణీ చేసిన నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి యూట్యూబ్ గణేష్






**డోన్ (స్ఫూర్తి పత్రిక): మార్చి 12:** నంద్యాల జిల్లా,డోన్ మండలం, డోన్ పట్టణం మున్సిపల్ కార్యాలయం లో, అంతర్జాతీయ మహిళా దినోత్సవం లో భాగంగా వారాల దినోత్సవం వేడుకలో రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పనితల సురేష్ ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా ఎస్సీ మోర్చా ప్రసాదు తప్పెట ప్రసాద్ సూచనలు మేరకు , నంద్యాల జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి యూట్యూబ్ గణేష్ ఆధ్వర్యంలో డోన్ పట్టణంలో పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి యూట్యూబ్ గణేష్ మాట్లాడుతూ మహిళలు ఏ రంగంలోనూ వెనకబడి ఉండడం లేదని, పారిశుద్ధ కార్మికుల్లో మహిళలు లేకపోతే సమాజం సుచి శుభ్రత ఉండదని అన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, మున్సిపల్ మేనేజర్ రవికుమార్, నంద్యాల జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి యూట్యూబ్ గణేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు రాజ్ పుత్ కమలేష్, ప్యాపిలి మండల అధ్యక్షుడు దామోదర్ నాయుడు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కె సి మద్దిలేటి, రాష్ట్ర నాయకులు హేమ సుందర్ రెడ్డి, యు మోర్చా నాయకులు అరుణ్ కుమార్, విజయ భాస్కర్, రామ చంద్ర నాయుడు, డాక్టర్ పోలా వెంకటేశ్వర్లు, ఈశ్వర్ నాయు డు, ఆర్మీ రామయ్య, ఉమాజీరావు, ఓబీసీ నాయకుడు నాగరాజు, ఓ బి సి జిల్లా నాయకులు అవుకు వెంకటేశ్వర్లు, నాగార్జున, ముదిరాజు లక్ష్మీనారాయణ,పాల్గొన్నారు.




# కెవిఆర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో సూక్ష్మజీవ పద్ధతులపై శిక్షణ

**కర్నూలు (స్ఫూర్తి పత్రిక): మార్చి 12 :** కర్నూలు నగరంలోని క్లస్టర్ విశ్వవిద్యాలయ పరిధిలో ఉన్న కెవిఆర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో డిబిటి-స్టార్ కళా శాల కార్యక్రమం ఆధ్వర్యంలో సూక్ష్మజీవ పద్ధతులపై మూడు రోజుల హ్యాండ్స్-ఆన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం, బయోటెక్నాలజీ మరియు బయోకెమిస్ట్రీ విభాగాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాయి. ముగింపు సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. వెంకట రెడ్డి, వైస్-ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వి. రంగారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సూక్ష్మజీవశాస్త్రంలో ఆచరణాత్మక జ్ఞానం ఎంతో అవసరమని, ఆధునిక ప్రయోగశాల పద్ధతులు మరియు సూక్ష్మజీవుల విశ్లేషణలో శిక్షణ ఇవ్వడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ మూడు రోజుల శిక్షణలో విద్యార్థులకు మీడియా తయారీ, స్టెరిలైజేషన్ పద్ధతులు, అసెప్టిక్ విధానాలు, పోర్ ప్లేట్ పద్ధతి, సూక్ష్మజీవుల వేరుచేయడం, గ్రామ్ స్టైనింగ్ మరియు మైక్రోస్కోపిక్ విశ్లేషణ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. అనంతపురం ప్రభుత్వ స్వయంప్రతిపత్తి కళాశాల మైక్రోబయాలజీ లెక్చరర్ డాక్టర్ హెచ్. పల్లవి రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించి విద్యార్థులకు మెళకువలు నేర్పారు. ఈ కార్యక్రమాన్ని డిబిటి-స్టార్ కళాశాల కోఆర్డినేటర్ డాక్టర్ కె. మైఖేల్ డేవిడ్ సమన్వయం చేయగా, వివిధ విభాగాల ఇన్‌చార్జులు డాక్టర్ ఎన్. రామి రెడ్డి, డాక్టర్ ఎం. వి. ఎన్. వి. ప్రసాద్ గుప్తా, అధ్యాపకులు డాక్టర్ టి. లావణ్య, డాక్టర్ ఎస్. షంషాద్ మరియు ఇతర లైఫ్ సైన్సెస్ అధ్యాపకులు సహకారం అందించారు. శిక్షణలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ముగింపులో సర్టిఫికెట్లు అందుకున్నారు.

# ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం



**నందవరం స్ఫూర్తి న్యూస్ మార్చి 12:** వైసీపీ ప్రభుత్వం ప్రజల వద్దకే సుపరిపాలన తీసుకువచ్చిందని వైసీపీ గ్రామ అధ్యక్షులు బజారమ్మ,పురుషోత్తం రెడ్డి అన్నారు. నందవరం మండల పరిధిలోని ముగతి గ్రామంలో ఎమ్మిగనూరు వైసిపి ఇన్చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణం తరువాత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 12 మార్చి 2011 సంవత్సరంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించి దిగ్విజయంగా ప్రజల గుండెల్లో పదిలమైన స్థానం సంపాదించి 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16వ ఏట అడుగుపెడుతున్న సందర్భంగా గ్రామ సచివాలయం-1 వైసిపి అధ్యక్షులు బజారమ్మ,సచివాలయం- 2 వైసిపి అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బోయ వాల్మీకి శ్రీనివాస్ నాయుడు,వైసీపీ గ్రామ రైతు సంఘం అధ్యక్షులు బాబయ్య చిన్న మిల్లన్న,వైసీపీ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు జీవరత్నం,మైనార్టీ అధ్యక్షులు మాచాపురం ఖాదర్ భాష,మహిళ కమిటీ అధ్యక్షులుగా పార్వతి,యువ నాయకుడు రమేష్ నాయుడు వాల్మీకి,దస్తగిరి,గొల్ల కేశవ్,గొల్ల దెబ్బ సోమేశ్,నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడి,ఆర్థిక మోసాలు పై అవగాహన సదస్సు

## ఎస్ఎంఎల్ కళాశాల అధ్యక్షులు డా ఎం సుశీలమ్మ



**ఎమ్మిగనూరు స్ఫూర్తి న్యూస్ మార్చి12:** పట్టణంలో స్థానిక శ్రీ మహాయోగి లక్ష్మమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల అధ్యక్షులు డాక్టర్ ఎం సుశీలమ్మ అధ్యక్షతన కామర్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎస్ ఈ బి ఐ,బెంగళూరు వారిచే పెట్టుబడి,ఆర్థిక మోసాలు పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ (ఎఫ్ ఏ సి) డాక్టర్ ఎం.సుశీలమ్మ మాట్లాడుతూ విద్యార్థులుకు వివిధ రకాల ఆర్థిక మోసాలు గురించి తెలియజేశారు. అదే విధంగా ఎస్ ఈ బి ఐ ట్రైనింగ్ ఆఫీసర్ ప్రసన్న కులకర్ణి మాట్లాడుతూ పెట్టుబడి చేసే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ డాక్టర్ క్రాంతి కుమార్,నాక్ కోఆర్డినేటర్ డాక్టర్ పాల్ దేవదానం,కామర్స్ డిపార్ట్మెంట్ అధ్యక్షులు బలరాముడు,అధ్యాపకులు రాజశేఖర్,తిప్పేస్వామి,వెంకటరాముడు మరియు ఇతర అధ్యాపకులు , అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి లక్ష్యం

## తెదేపా మండల అధ్యక్షులు కాశీంవలి




**నందవరం స్ఫూర్తి న్యూస్ మార్చి 12:** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెదేపా మండల అధ్యక్షులు కాశీంవలి పేర్కొన్నారు. గురువారం మండల టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద నాలుగు వేలు,కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ కింద రెండు వేల రూపాయలు శుక్రవారం రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నారు. నందవరం మండలంలోని 12,939మంది రైతులకు అన్నదాత ద్వారా 5కోట్ల 18లక్షలు, పీఎం కిసాన్ ద్వారా 2కోట్ల 14లక్షల రూపాయలు ప్రభుత్వం విడుదల చేస్తుందన్నారు.రైతులు, ప్రజలు కూడా మంచి చేసి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్,మంత్రి లోకేష్,ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి లకు నందవరం మండల రైతుల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు శంకరమ్మ,నరసింహులు,పేటా సామ్యేల్, గోవిందు,గణేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో చదువుపై పట్టు పెంచడమే లక్ష్యం

## 26 మండలాల టీచర్లతో రెండు రోజుల పాటు వర్క్‌షాప్





**కర్నూలు (స్ఫూర్తి పత్రిక) మార్చి 12 :** క్రైమ్ ప్రతినిధి మార్చి 12:విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని బలోపేతం చేయడం మరియు మదింపు విధానాలను సమర్థవంతంగా అమలు చేయడం లక్ష్యంగా కర్నూలు సిల్వర్ జూబ్లీ కళాశాలలో నిర్వహించిన రెండు రోజుల వర్క్‌షాప్ ముగిసింది. జిల్లాలోని 26 మండలాల నుండి ప్రతి మండలం నుంచి ఎనిమిది మంది చొప్పున మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం మదింపు ప్రమాణాలను మెరుగుపరచడంపై వారికి అవగాహన కల్పించారు. జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసనంలో ఉన్న లోపాలను గుర్తించి, వాటికి తగిన పరిష్కారాలను కనుగొనాలని సూచించారు. ముఖ్యంగా 3, 6, 9 తరగతుల విద్యార్థుల సామర్థ్యాలను సమగ్రంగా అంచనా వేయడంలో ఈ శిక్షణ ఎంతో దోహదపడుతుందని తెలిపారు. సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ లోక రాజు మాట్లాడుతూ విద్యార్థులు పాఠాలలోని భావనలను లోతుగా అర్థం చేసుకునేలా బోధన సాగాలని, విశ్లేషణాత్మక ఆలోచనలను పెంపొందించాలని కోరారు. అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ షేక్ రఫీ మాట్లాడుతూ విద్యా ప్రమాణాల విశ్లేషణకు, అభ్యాస బలహీనతలను గుర్తించేందుకు ఈ కార్యక్రమం కీలకంగా మారుతుందని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు నాన్-రెసిడెన్షియల్ విధానంలో జరిగిన ఈ శిక్షణలో మదింపు విధానాలు, సామర్థ్యాల అంచనాపై గ్రూప్ చర్చలు, కార్యాచరణ ప్రణాళికలు రూపొందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు విజయ భాస్కర్, వినోద్, వెంకట రెడ్డి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాల షోరూంలో ఆకస్మిక తనిఖీలు..



**డోన్ (స్ఫూర్తి పత్రిక) మార్చి 12:** జిల్లా రవాణా శాఖ అధికారి, నంద్యాల వారి ఆదేశాల మేరకు ఈ రోజు డోన్ పట్టణంలోని ద్విచక్ర వాహనాల షోరూమ్‌ల లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించ బడినవి. ఈ తనిఖీలలో కొంతమంది డీలర్లు మరియు సబ్ డీలర్లు ఆర్‌టిఏ ఫీజులు అని చెప్పి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు గుర్తించ బడింది. ఈ విషయం పై అవసరమైన చర్యలు తీసుకునేందుకు సంబంధిత నివేదికను జిల్లా రవాణా శాఖ అధికారికి పంపించబడుతుంది. అలాగే డోన్ పట్టణంలోని అన్ని ద్విచక్ర వాహనాల షోరూమ్ డీలర్లకు వాహనం యొక్క ఎక్స్-షోరూమ్ ధర, రోడ్ ట్యాక్స్, రోడ్ సేఫ్టీ సెస్ మరియు తాత్కాలిక రిజిస్ట్రేషన్ ఫీజులు స్పష్టంగా షోరూమ్‌లో ప్రదర్శించవలసిందిగా ఆదేశించబడింది. డీలర్లు ప్రదర్శించిన ధరలకు అదనంగా డబ్బులు వసూలు చేసినట్లయితే, ప్రజలు డోన్ ఆర్టీవో కార్యాలయం లేదా నంద్యాల ఆర్టీవో కార్యాలయానికి ఫిర్యాదు చేయవలసిందిగా కోరడమైనది.

## వానొస్తే కరెంట్ కట్.. గ్రేటర్‌లో నిత్యకృత్యంగా మారిన విద్యుత్ కోతలు



'మణికొండ, పుప్పాలగూడ, డైమండ్‌హిల్స్ ప్రాంతంలో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంది. హెచ్చు తగ్గులతో సరఫరా అవుతుండటంతో ఇంట్లోని గృహోపకరణాలు దెబ్బతిన్నాయి. ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్‌కు ఫోన్ చేసినా స్పందన లేదు.' అని మణికొండకు చెందిన విద్యుత్ వినియోగదారుడు అనిల్ మల్లాడి ఆదివారం ట్విట్టర్‌లో పోస్టు చేశారు. ఇలా ఒక్క మణికొండ ప్రాంతంలోనే కాదు.. గ్రేటర్‌లోని చాలా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం అనేది నిత్యకృత్యంగా మారింది. వర్షం వస్తుందంటే చాలు %ా% కరెంటు పోతుందన్న భయం నగరవాసులను వెంటాడుతూనే ఉన్నది. పది రోజుల నుంచి కురుస్తున్న వానలతో నగరంలో చాలా చోట్ల విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నది. ఇటీవల మధురానగర్ డీ బ్లాక్ ప్రాంతంలో ఏకంగా 28 గంటల పాటు సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## చైనాలో మరో భయాంకర వైరస్ గుర్తింపు మెదడుపైనే ఎఫెక్ట్!



చైనాలో మరో కొత్త రకం వైరస్ బయటపడింది. వెట్‌ల్యాండ్ అని పిలవబడే అత్యంత ప్రమాదకరమైన వైరస్‌ను శాస్త్రవేత్తలు కనుగొన్నారు. మెదడు, నాడీ సంబంధిత వ్యాధులకు ఇది కారణమవుతుందని గుర్తించారు. ఈ వెట్‌ల్యాండ్ వైరస్‌ను తొలుత 2019లో గుర్తించారు. మంగోలియాలోని చిత్తడి నేలకు చెందిన ఓ 61 ఏళ్ల వృద్ధుడు అప్పట్లో అనారోగ్యానికి గురయ్యాడు. ఐదు రోజుల పాటు జ్వరం, తలనొప్పి, వాంతులు వంటి లక్షణాలు కనిపించాయి. ఈ లక్షణాలు కాస్త అనుమానాస్పదంగా ఉండటంతో పరిశోధకులు అప్రమత్తమయ్యారు. సమీప ప్రాంతాల్లోని దాదాపు 14,600 జీవులను సేకరించి అధ్యయనం చేశారు. వీటిలో దాదాపు రెండు శాతం పరాన్న జీవుల్లో జన్యు పదార్థం ఉన్నట్లు గుర్తించారు. అలాగే మంగోలియా ప్రాంతంలోని 640 మంది అటవీ అధికారుల రక్త నమూనాలను సేకరించి పరిశోధకులు విశ్లేషించారు. అందులో 12 మందిలో ఈ రకమైన వైరస్ ఉన్నట్లు తేలింది. జ్వరం, మైకం, తలనొప్పి, వికారం, విరేచనాలు వంటి లక్షణాలను వారిలో గుర్తించారు. వీరిలో మెదడు, వెన్నెముక ద్రవంలో అధిక తెల్ల రక్త కణాల సంఖ్య కారణంగా ఒక రోగి కోమాలోకి వెళ్లాడు. అయితే చికిత్స తర్వాత వీరంతా కోలుకున్నారు. కానీ ఎలుకలపై ల్యాబ్‌ల్లో చేసిన ప్రయోగాల్లో ప్రాణాంతకమైన ఇన్‌ఫెక్షన్లకు కారణమవుతుందని గుర్తించారు. ముఖ్యంగా మెదడు, నాడీ సంబంధిత అనారోగ్య సమస్యలు వస్తున్నాయని కనుగొన్నారు. తాజాగా ఈ అధ్యయానికి సంబంధించిన నివేదికను ది న్యూ ఇంగ్లండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్‌లో ప్రచురితమైంది. వెట్‌ల్యాండ్ వైరస్ అనేది క్రిమియన్ కాంగో హెమరేజిక్ ఫీవర్ గ్రూప్‌నకు చెందిన వైరస్. ఇది పరాన్న జీవుల ద్వారా వ్యాపిస్తుంది. పందులు, గొర్రెలు, గుర్రాల్లోనూ ఆర్ఎన్ఏ ఇది వరకే ఉన్నట్లు గుర్తించారు.

## ఆహారంతో ఆక్సిజన్






అత్యధిక స్థాయిలో యాంటిఆక్సిడెంట్లు లభించే పండ్లలో స్ట్రాబెర్రీలు ముందుంటాయి. ఇవి శరీరంలోకి ప్రవేశించే వ్యాధికారక బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. వీటిలోని పాలీఫినాల్ సమ్మేళనాలు.. ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. స్ట్రాబెర్రీల్లో సమృద్ధిగా దొరికే విటమిన్ సి మూలకాలు.. శరీరంలోని పోషక లోపాలను సవరిస్తాయి. వీటిని తరచుగా తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సినంత శక్తి లభించడంతోపాటు ఆక్సిజన్ స్థాయిలూ పెరుగుతాయి.

**మామిడి:** రుచిలోనే కాదు.. మనిషికి ఆరోగ్యాన్ని ప్రసాదించడంలోనూ మామిడి పండు రారాజే! మామిడి పండ్లలో 'బీటా కెరోటిన్' అనే పదార్థం ఉంటుంది. రోగనిరోధక శక్తిని పెంచడంలో ఇది ఎంతో సాయపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ ఎ, విటమిన్ సి.. శరీరానికి అనేక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి. వీటిని తినడం వల్ల శరీరంలో ఆక్సిజన్ లెవెల్స్ కూడా పెరుగుతాయి.


## గొప్ప స్నేహం

క్రీస్తు సందేశం



మన జీవితంలో ఓ మంచి స్నేహితుణ్ని సంపాదించుకోవడం చాలా కష్టతరం. ఈ స్వార్థ జగత్తులో, ఎవరి బతుకు వారిదే అన్నట్టున్న ఈ రోజుల్లో నిబద్ధత గలిగిన స్నేహితులు కనిపించడం అరుదైన విషయమే! మానవుడికి శుభం కలిగించే మంచి స్నేహం గురించి యోబు భక్తుడు చెబుతూ 'ఆయనతో సహవాసం చేసిన యెడల నీకు సమాధానం కలుగును ఆలాగున నీకు మేలు కలుగును' (యోబు, –22,:–21,) అని ప్రస్తావించాడు. దేవుడితో సహవాసమా? ఎంత గొప్ప భాగ్యం? దేవుడితోనే మాట్లాడుతూ, ఆయనతోనే ఆలోచిస్తూ, చర్చిస్తూ, అన్న పానీయాలు సేవిస్తూ ఆయనతోనే నిరంతరం నివసిస్తూ ఉండటం ఎంతటి అవకాశం! నిజమే ప్రభువుతో కలిసి నడిచిన వారికి, నిత్యం తిరిగిన వారికి అనుక్షణం ఆయన రక్షణ లభిస్తుంది. విడువక, ఎడబాయక మనల్ని కంటికి రెప్పలా కాచి కాపాడతాడు. అంతేకాదు 'నీవు నావాడవు' అని భరోసా ఇస్తాడు. అలా అనగలిగేది ప్రేమ, బాధ్యత ఉన్నవాడే. నీవు దాక్కునే స్థలంలో కూడా రక్షణ కవచంలా పక్షిరెక్కలా కాచి కాపాడే గొప్ప స్నేహితుడు దేవుడు. 'నేను నిన్ను విమోచించి యున్నాను భయపడకుము, పేరుపెట్టి నిన్ను పిలిచియున్నాను.. నీవు నా సొత్తు' (యెషయా 43:1) వాక్యాలు.. గొప్ప స్నేహాన్ని చాటిచెబుతాయి.

## టెల్కోలకు ఊరట టెంప్లెట్స్, కంటెంట్ రిజిస్ట్రేషన్ కోసం గడువు పెంచిన ట్రాయ్




స్పామ్ కాల్స్, స్పామ్ మెసేజ్‌లకు అడ్డుకట్ట వేసేందుకు టెలికం రెగ్యులరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్).. టెల్కోలకు మరొక నెల గడువు పొడిగించింది. వైట్ లిస్టెడ్ కానీ యూఆర్ఎల్స్, ఓటీటీ లింక్స్, ఏపీకే (ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీస్), కాల్ బ్యాక్ నంబర్లకు సంబంధించిన మెసేజ్‌లను నిలిపివేసే విషయమై టెలికం సంస్థలకు రిలీఫ్ కల్పించింది ట్రాయ్. టెలికం సంస్థలు %–% రిలయన్స్ జియో, భారతీ ఎయిర్ టెల్, వొడాఫోన్ ఐడియా– మెసేజ్ టెంప్లేట్స్, కంటెంట్‌లను ఈ నెల 31 లోపు రిజిస్టర్ చేసుకోవాలని ట్రాయ్ ఆదేశించింది. ఈ గడువు సరిపోదని, మరికొంత టైం పెంచాలని టెలికం సంస్థలు కోరారు. తాజాగా మరోమారు గడువు పొడిగించిన ట్రాయ్.. అక్టోబర్ ఒకటో తేదీ తర్వాత గడువు పొడిగించేది లేదని తేల్చి చెప్పింది. టెంప్లెట్స్, కంటెంట్ రిజిస్టర్ కాకుంటే మొబైల్ ఫోన్ యూజర్లకు సందేశాలు పంపడం నిలిపివేస్తామని పేర్కొంది. స్పామ్ కాల్స్, సందేశాలను నివారించడానికి, కంటెంట్ లేదా టెంప్లెట్స్ రిజిస్టర్ చేసుకోవడానికి టెలికం కంపెనీలన్నీ బ్లాక్ చెయిన్ టెక్నాలజీ బేస్డ్ టూల్స్ వినియోగించాల్సి ఉంటుంది. ట్రాయ్ వద్ద రికార్డులకు అనుగుణంగా లేని మెసేజ్ లను అక్టోబర్ నుంచి నిలిపివేస్తారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్ పై వేటు?



హైదరాబాద్ మహానగరంలో హైడ్రా మొన్నటి నుంచి బీభత్సం సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. పొద్దున లేస్తే చాలు హైడ్రా... కూల్చివేతలే టీవీ ఛానల్ లో కనిపిస్తున్నాయి. పేద దానికి ఆనే తేడాలు లేకుండా... ప్రతి ఒక్కరికి నోటీసులు ఇచ్చి మరి అక్రమంగా నిర్మించిన ఇండ్లను అలాగే ఫామ్ హౌస్ లను... ధ్వంసం చేస్తోంది హైడ్రా. 1974 జియోగ్రాఫికల్... మ్యాప్ ఆధారంగా చెరువులను మళ్లీ పునరుద్ధరించేందుకు హైడ్రాను తీసుకువచ్చారు. అయితే 1974 ప్రకారం చూసుకున్నట్లయితే.. చాలావరకు కట్టడాలు... చెరువులోనే జరిగాయి. దీంతో రేవంత్ రెడ్డి అన్నయ్య తిరుపతి రెడ్డి అలాగే నాగార్జున లాంటి వారు తప్పిదాలు చేసి ఎఫ్టిఎల్ పరిధిలో స్థలాలు అలాగే ఇండ్లు కొనుగోలు చేసి ఇప్పుడు అవమానాలు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే అక్కినేని నాగార్జున %చీ% కన్వెన్షన్..ను ధ్వంసం చేశారు అధికారులు. రేవంత్ అన్న తిరుపతిరెడ్డి, మురళీమోహన్ లాంటి వారికి కూడా నోటీసులు ఇచ్చారు. అదే సమయంలో పేదవారికి సంబంధించిన ఇండ్లను కూడా ధ్వంసం చేస్తుంది హైడ్రా. ఈ నేపథ్యంలోనే రేవంత్ రెడ్డి కంటే... హైడ్రా కమిషనర్ రంగనాథ్ బాగా హైలైట్ అవుతున్నారు. ఈ తరుణంలోనే తెరపైకి కొత్త విషయం వచ్చింది. అతి త్వరలోనే రంగనాథ్.. ఆ పోస్టు నుంచి బదిలీ కాబోతున్నారట. ఆయన స్థానంలో ఓ డమ్మీ అధికారిని హైడ్రా కమిషనర్ చేయబోతున్నారట. అయితే హైడ్రా కూల్చివేతల వల్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి... వ్యతిరేకత వస్తుందని కాంగ్రెస్ పార్టీ గ్రహించిందని సమాచారం. అందుకే హైడ్రా పవర్సు తగ్గించేందుకు కమిషనర్ను మార్చుతున్నారట. ఇందులో భాగంగానే హైడ్రా తాజాగా కీలక ప్రకటన కూడా చేసింది. ఎఫ్టిఎల్ పరిధిలో ఉన్న నివాస గృహాలను అస్సలు కూల్చబోమని తెలిపింది. ఎఫ్ టి ఎల్ పరిధిలో ఇప్పుడు కడుతున్న కట్టడాలను మాత్రమే ధ్వంసం చేస్తామని ప్రకటన చేశారు రంగనాథ్. ఇక ఈ ప్రకటనతో త్వరలోనే రంగనాదు పై వేటు పడనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

## మొబైల్ ఫోన్లతో బ్రెయిన్ క్యాన్సర్ ముప్పుపై తాజా సర్వేలో ఏం తేలిందంటే..!



ఆధునిక జీవితంలో ప్రతి ఒక్కరూ రోజులో ఎక్కువ గంటలు మొబైల్ ఫోన్లతోనే గడుపుతున్నారు. ఫోన్ లేకుండా ఒక్క క్షణం కూడా ఉండలేని వారెంతో మంది. మొబైల్ ఫోన్ల విపరీత వాడకంతో ఎన్నో దుష్పరిణామాలు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే మొబైల్ ఫోన్ల వాడకం గురించి తాజా అధ్యయనం వివరాలు కాస్త ఉపశమనం కలిగించేలా ఉన్నాయి. మొబైల్ ఫోన్లతో బ్రెయిన్ క్యాన్సర్ ముప్పు పెరగదని ఈ అధ్యయనం స్పష్టం చేసింది. మొబైల్ ఫోన్లు, బ్రెయిన్ క్యాన్సర్ మధ్య ఎలాంటి సంబంధం లేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%) రివ్యూ వెల్లడించింది. గత కొద్ది దశాబ్దాలుగా మొబైల్ ఫోన్ వాడకం విపరీతంగా పెరిగినా అదే స్థాయిలో బ్రెన్ క్యాన్సర్ల కేసులు పెరగలేదని పేర్కొంది. పదేండ్లకు పైగా మొబైల్ ఫోన్లు వాడుతున్న వారు, మొబైల్ ఫోన్లతో ఎక్కువ సమయం గడిపేవారిలోనూ బ్రెయిన్ క్యాన్సర్ కేసుల సంఖ్య పెరగలేదని గుర్తించారు. 1994, 2022 మధ్య న్విహించిన 63 అధ్యయనాలను ఈ రివ్యూ పరిశీలించింది. ఆస్ట్రేలియా ప్రభుత్వ రేడియేషన్ ప్రొటెక్షన్ అథారిటీ నిపుణులు సహా పది దేశాల నుంచి 11 మంది పరిశోధకులు ఈ రీసెర్చ్‌ను చేపట్టారు. మొబైల్ ఫోన్లు, టీవీలు, బేబీ మానిటర్స్, రాడార్ వంటి పరికరాల్లో ఉపయోగించే రేడియోఫ్రీక్వెన్సీ రేడియేషన్ ప్రభావాలపై ఈ రివ్యూ ప్రధానంగా దృష్టిసారించింది. ఈ అధ్యయనంలో మొబైల్ ఫోన్ల వాడకానికి, బ్రెయిన్ క్యాన్సర్‌కు ఎలాంటి సంబంధం వెల్లడికాలేదని అధ్యయన సహ రచయిత, యూనివర్సిటీ ఆఫ్ అక్లాండ్, న్యూజిలాండ్ క్యాన్సర్ ఎపిడమాలజీ నిపుణులు ప్రొఫెసర్ మార్క్ ఎల్వుడ్ తెలిపారు. ఇక ఇతర రకాల క్యాన్సర్‌లకు సంబంధించిన అధ్యయనం వేరొక నివేదికలో పొందుపరిచామని చెప్పారు.

# సమస్యా నీదే పరిష్కారమూ నీదే!

గీతా వాక్యం

న కాంక్షే విజయం కృష్ణ! న చ రాజ్యం సుఖానిచ!
కింనో రాజ్యేన గోవింద! కిం భోగైర్జీవితేన వా?



'కృష్ణా! నాకు విజయంపై కోరికలేదు. ఓ! గోవిందా.. నాకు ఈ రాజ్యంతో గానీ, భోగాలతో గానీ, జీవితంతో గానీ ఏ విధమైన ప్రయోజనం లేదు!' అంటూ కురుక్షేత్రంలో అర్జునుడు అస్త్రసన్యాసం చేశాడు. అది కురుక్షేత్రం. అంటేనే కార్యక్షేత్రం. అక్కడ కర్తవ్యాన్ని నిర్వహించాలే కానీ, సొంత భావనలకు అవకాశం ఉండదు. క్షత్రియుడిగా అర్జునుడి కర్తవ్యం ధర్మహాని జరుగుతున్న సమయంలో, అధర్మాన్ని నిగ్రహించి ధర్మాన్ని సంస్థాపించడం. నిర్దేశిత ధర్మాచరణకు సిద్ధమై కురుక్షేత్రానికి వచ్చిన అర్జునుడు.. ఇరుసైన్యాలలో తనవారిని చూసి, విమోహియై అస్త్రసన్యాసం చేస్తున్నాడు. కార్యాచరణవేళ సమర్థుడైన వ్యక్తి అస్త్రసన్యాసం చేయడం అవాంఛనీయం. లక్ష్యం నిర్దేశితమైంది. వనరులు సమకూర్చుకున్నారు. యోజనా ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఎవరి బాధ్యతలు వారికి అప్పగించడం జరిగింది. అర్జునుడి కార్య నిర్వహణా దక్షత, ధైర్య సాహసాలు, ప్రజ్ఞాపాటవాలు, గతంలో తాను సాధించిన విజయాలు ప్రాతిపదికగా.. అతణ్ని పూర్తిగా నమ్మి ఏడు అక్షౌహిణులతో పదకొండు అక్షౌహిణుల సైన్యాన్ని ఎదిరించడానికి రంగం సిద్ధమైంది. ఆ సమయంలో అర్జునుడు అస్త్రసన్యాసం చేశాడు. ఇక్కడ కృష్ణా, గోవిందా అనే రెండు సంబోధనలు ముఖ్యమైనవి. 'కృష్..' అనేది భూవాచకం. భూమి ఫలితాన్నిస్తుంది. భూమి కృషికి, కర్తవ్యపాలనకు సంకేతం. 'ణ' కారం నివృత్తి మార్గం. ఫలితాపేక్షతో చేసే కృషి వల్ల మోక్షం రాదు. ఫలితాపేక్షలేకుండా ఎవరైతే కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వహిస్తారో వారికి మోక్షం వస్తుంది. 'నేను చంపుతున్నాను' అనే కర్తృత్వ భావన అర్జునుడిలో ఉంది. గోవిందా అనడంలో %ా% 'గో' శబ్దం ఇంద్రియాలకు ప్రతీక. ఇంద్రియాలను జయించిన వారికి శాశ్వతమైన ఆనందాన్ని ఇచ్చేవాడు గోవిందుడు. ఇంద్రియాలను జయించడం అంటే ఇంద్రియాల పని విధానాన్ని అవగాహన చేసుకొని, వాటిని ప్రభావవంతంగా ఉపయోగించుకోవడం మాత్రమే. జీవితమనే మరొక పదం ఉన్నది ఇందులో. బతకడం వేరు, జీవించడం వేరు. జీవించడంలో ప్రయోజనం ఉంది. అర్థవంతమైన, ప్రయోజనకరమైన, ఆనందకరమైన, అభ్యుదయకారకమైనది జీవితం. సుఖభోగాలు రెండూ భౌతిక జీవితానికి సంబంధించినవే. ప్రలోభానికి గురిచేసేవే. రాజ్యమూ శాశ్వతం కాదు. 'అశాశ్వత రాజ్యభోగాల కోసం, అయినవారిని అంతమొందించడం యుక్తమా?' అని సంశయిస్తున్నాడు అర్జునుడు. అర్జునుడు ఇప్పుడు తన సమర్థత కన్నా తక్కువ స్థాయి భావాలని ప్రదర్శించి అవే ఉదాత్తమైనవిగా భ్రమపడుతున్నాడు. తనకు యుద్ధాలు కొత్తనా? ఎన్నో యుద్ధాలలో పాల్గొని జైత్రయాత్రలు చేశాడు. ఆ యుద్ధాలలో ఎందరు చనిపోలేదు? పిరికివాడా.. అంటే కాలకేయ నివాత కవచాది రాక్షసులను నిగ్రహించాడు. ఇంద్రుని అర్ధ సింహాసనాన్ని అధిష్ఠించాడు. భౌతిక సంపదల పట్ల ఉదాసీనత మోక్షానికి అవసరమే! కానీ, అర్జునుడిలో ఇంకా అలాంటి మానసికస్థితి ఉత్పన్నం కాలేదు. అతని మనసు, బుద్ధి కలత చెంది ద్వైదీ భావనలతో సంక్షుభితమై అయోమయంలో ఉన్నాయి. కర్తవ్యంపై అసంతృప్తితో కూడిన వేదన కలిగింది. విభ్రమకు లోనైన మనసుతో తనది కారుణ్య భావన అనే ముసుగులో నిర్వికారతను ఆశ్రయించాడు. అర్జునుడు ధర్మ స్థాపనలో అనివార్యమైతే యుద్ధంలో ఎవరినైనా ఎదిరించాలే కానీ, క్లీబత్వాన్ని చూపకూడదనే జ్ఞానం లేనివాడా? అంటే కాదు. మరి ఎందుకా నిర్వేదన? మనసు చంచలమైనప్పుడు సందిగ్ధత పలకరిస్తుంది. ఆ సమయంలోనే మార్గదర్శకుడు అవసరమవుతాడు. వ్యక్తిలో సహజ స్థితియైన చేతన వెలుగు చూడాలి. దానికి ప్రేరణనిస్తూ వ్యక్తిని కర్తవ్యపరాయణుడిని చేసే దిశలో నడిపించేది భగవద్గీత.

## శ్రీవరసిద్ధి వినాయకస్వామినే నమః ధ్యాయామి ధ్యానం సమర్పయామి





(కింది శ్లోకం చదువుతూ స్వామిపై అక్షతలు వేస్తూ నమస్కరించాలి) ఆవాహనం శ్లో? అత్రాగచ్ఛ జగద్వంద్య సురరాజార్చితేశ్వర అనాథనాథ సర్వజ్ఞ, గౌరీగర్భ సముద్భవ ?ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః ఆవాహయామి ఆవాహనం సమర్పయామి (కింది శ్లోకం చదువుతూ స్వామిపై అక్షతలు వేస్తూ నమస్కరించాలి)ఆసనం శ్లో? మౌక్తికైః పుష్యరాగైశ్చ నానారత్నైర్విరాజితం రత్న సింహాసనం చారు ప్రీత్యర్థం ప్రతిగృహ్యతాం ?ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః నవరత్న ఖచిత స్వర్ణసింహాసనార్థం-హరిద్రాక్షతాన్ సమర్పయామి. (కింది శ్లోకం చదువుతూ పుష్పముతో గణేశుని చేతులపై నీళ్లు చల్లాలి) అర్ఘ్యం శ్లో? గౌరీపుత్ర నమస్తేస్తు శంకరస్య ప్రియనందన గృహాణార్ఘ్యం మయాదత్తం గంధపుష్పాక్షతైర్యుతం ?ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః హస్తయోః అర్ఘ్యం సమర్పయామి (కింది శ్లోకం చదువుతూ పుష్పముతో గణేషుని పాదాలపై నీళ్లు చల్లాలి)పాద్యం శ్లో? గజవక్త్ర నమస్తేస్తు సర్వాభీష్టప్రదాయక భక్త్యాపాద్యం మయాదత్తం గృహాణ ద్విరదానన ?ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః పాదయోః పాద్యం సమర్పయామి ఆచమనీయం శ్లో? అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణ వరపూజిత గృహాణాచమనం దేవ తుభ్యం దత్తం మయా ప్రభో?ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః ముఖే: శుద్ధ ఆచమనీయం సమర్పయామి ఏకబిగిన రాసేశాడు తెలివితేటలకు గణపతిని ప్రతీకగా భావిస్తారు. వ్యాసుడు చెప్పిన మహాభారతాన్ని రాసింది ఆయనే. వ్యాసుడు భారతం రాయడానికి సర్వజ్ఞుడైన ఒక లేఖకుడు కావాలనుకున్నాడు. వినాయకుడి కన్నా సమర్థుడైన లేఖకుడు మరెవరూ ఉండరని భావించాడు. తాను చెబుతుంటే మహాభారతం రాసి పెట్టాల్సిందిగా గణేశుడిని అడిగాడు వ్యాసుడు. అయితే, గణపతి వెంటనే సమ్మతించలేదు. వ్యాసుడికి పరీక్ష పెట్టాలనుకున్నాడు. 'మహర్షి తన మనోఫలకంపై దర్శించిన విషయాలు చెబుతారా? పాండిత్య ప్రదర్శన చేస్తారా?' తెలుసుకోవాలని భావించాడు. మహాభారతం రాయడానికి అంగీకరిస్తూనే ఒక షరతు విధించాడు. 'మీరు ఆపకుండా చెబితేనే రాస్తాను, ఎక్కడ తటపటాయించినా ఘంటం పక్కన పెట్టేస్తాను, మళ్లీ ముట్టుకోను' అంటాడు. అందుకు వ్యాసుడు అంగీకరిస్తాడు. అలా లక్షకుపైగా శ్లోకాలు ఉన్న మహాభారతాన్ని ఆపకుండా చెప్పాడు. వ్యాసుడు చెప్పింది చెప్పినట్టుగా ఆపకుండా కావ్యాన్ని పూర్తిగా రాశాడు గణేశుడు.



### ధర్మసందేహం

గణపతికి కుడుములు, ఉండ్రాళ్లు నైవేద్యంగా ఎందుకు సమర్పిస్తారు?'లక్ష్యం లక్షప్రదో లక్ష్యో లయస్థో లడ్డుకప్రియః లాసప్రియో లాస్యపరో లాభకృల్లోక విశ్రుతః?'అంటుంది గణపతి సహస్రనామ స్తోత్రం. లోకఖ్యాతి గడించిన వినాయకుడిని 'లడ్డుక ప్రియః' అని గణేశ పురాణమూ చెబుతున్నది. అందుకే వినాయకుడికి ఉండ్రాళ్లు, కుడుములు, మోదక్‌లతోపాటు లడ్డూలనూ నివేదనగా సమర్పిస్తారు'ముదాకరాత్త మోదకం, సదా విముక్తి సాధకం' అని గణేశ పంచరత్న స్తోత్రంలో గజాననుడిని స్తుతించారు ఆదిశంకరాచార్యులు. 'మోదకాలను నైవేద్యంగా పెట్టగానే ఆనందించే దైవమా!' అని కీర్తించారు. గణపతికి ఇష్టమైన కుడుముల గురించి పురాణాల్లోనూ ఒక కథ ప్రచారంలో ఉంది. ఒకసారి బాల గణపతితో కలిసి శివపార్వతులు అరణ్యంలో సంచరిస్తుంటారు. గణేశుడికి ఆకలి వేయడంతో సమీపంలో ఉన్న అత్రి మహాముని ఆశ్రమానికి వెళ్తారు. వారికి ఘనమైన అతిథ్యం ఇస్తారు అత్రి మహర్షి, అనసూయాదేవి దంపతులు. ఆకలిగా ఉన్న బాల వినాయకుడికి పంచభక్ష్య పరమాన్నాలు చేసి వడ్డిస్తుంది అనసూయాదేవి. ఎంత తిన్నా, బొజ్జ గణపయ్య ఆకలి తీరదు. అప్పుడు ఆ ఇల్లాలు వరిపిండితో చేసిన కుడుము ఒకటి ఇస్తుంది. అది తినగానే గణపతి బొజ్జనిండి 21సార్లు త్రేన్చాడట! అప్పటినుంచి 21 కుడుములు, 21 ఉండ్రాళ్లు గణపతికి నైవేద్యంగా పెట్టి, ఒక్కోటి గణపతికి ఇచ్చి, పదేసి చొప్పున దానం చేసి, మిగతావాటిని ప్రసాదంగా తీసుకుంటారు. వినాయక మంటపాల్లో కుడుములకు ప్రతిగా లడ్డూను స్వామివారికి నైవేద్యం సమర్పించే ఆచారం ఉంది.

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool |
Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com